

# నవభూమి కరీంనగర్

అనుబంధం

23 సెప్టెంబర్,2024 సోమవారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


## మహానగరం దిశగా

# అడుగులు



**కరీంనగర్ –నవభూమి:** కరీంనగర్ నగరపాలక సంస్థ గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్‌గా దిశగా అడుగులు పడుతున్నాయి.మరో నాలుగు నెలల్లో ప్రస్తుతమున్న పాలకవర్గ గడువు ముగుస్తుండగా.. తిరిగి ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. కొన్ని నెలలు ప్రత్యేకాధికారి పాలన ఏర్పాటు చేసే అవకాశముండటంతో ఆ లోపు సమీపంలోని గ్రామాలను విలీనం చేసి డివిజన్ల సంఖ్య పెంచడంతోపాటు పునర్విభజన చేయాలనే డిమాండ్ వచ్చింది. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమీప గ్రామాలతోపాటు కొత్తపల్లి పురపాలికను విలీనం చేసేందుకు పురపాలక శాఖకు ప్రతిపాదనలు పంపించాలని శనివారం జిల్లా పాలనాధికారికి లేఖ పంపించారు. మరో వైపు గ్రామపంచాయతీ ఎన్నికల కోసం ఓటర్ల జాబితా తయారీ ప్రక్రియ చకచకా జరుగుతుండటంతో మళ్లీ విలీన ప్రక్రియ చర్చనీయాంశంగా మారింది.ఆరేళ్ల కిందట ఎనిమిది గ్రామాలు 1987లో రాంనగర్, రాంపూర్ పంచాయతీలను విలీనం చేశారు. ఆ తర్వాత 2018లో ఎనిమిది గ్రామాలను విలీనం చేశారు. 50 డివిజన్లను 60 డివిజన్లకు పెంచారు. అలుగునూర్, సదాశివపల్లి, పద్మనగర్, రేకుర్తి, సీతారాంపూర్, ఆరెపల్లి, తీగలగుట్టపల్లి, వలంపహాడ్ కాలనీలుగా ఏర్పడ్డాయి. గతంలో కంటే కొంతమేర రహదారులు, మురుగుకాలువలు, వీధిదీపాలు వంటి సౌకర్యాలు మెరుగుపడటం, భూముల విలువ పెరిగింది. ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతుండగా కొత్తగా గ్రామాలు కలపాలని నిర్ణయించారు.మొదలైన ప్రయత్నాలు? రాష్ట్రంలో మహానగరపాలక సంస్థ హైదరాబాద్ కాకుండా వరంగల్ గ్రేటర్ కార్పొరేషన్ ఒక్కటే ఉంది. కరీంనగర్ చుట్టూ ఉన్న గ్రామాలను విలీనం చేస్తే జనాభా, విస్తీర్ణం పెరిగే అవకాశముంది. దాని ఆధారంగా గ్రేటర్ చేయాలనే ప్రయత్నాలు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పురపాలిక నుంచి నగరపాలక సంస్థగా హోదా కల్పించారు. మళ్లీ హోదా పెంచితే ఎలా ఉంటుందనే ఆలోచనలో పడినట్లుగా ప్రచారం జరుగుతోంది. మరో వైపు కొత్తపల్లి పురపాలికను ఏర్పాటు చేసినా జనాభా, ఇళ్ల సంఖ్య తక్కువగా ఉంటుంది. ఆదాయ మార్గాలు కూడా తక్కువగా ఉండటంతో పూర్తి స్థాయిలో అభివృద్ధి పనులు చేయడంలో కాని, అధికారులను నియమించలేని పరిస్థితి నెలకొంది. ఇప్పటికీ డిప్యుటేషన్‌పై అధికారులను నియమిస్తున్నారు.కరీంనగర్‌లోకి ఏడు ప్రాంతాలు నగరపాలక సంస్థ పరిధిలోకి కరీంనగర్ రూరల్ మండలంలోని మూడు గ్రామాలు, కొత్తపల్లి మండలంలోని మూడు గ్రామాలు, కొత్తపల్లి పురపాలికను విలీనం చేసేందుకు ప్రతిపాదనలు చేయనున్నారు. నగరానికి పది కిలోమీటర్ల దూరంలో ఇవి ఉన్నాయి. పట్టణీకరణతోపాటు ప్రజలకు కనీస సౌకర్యాలు మెరుగుపడతాయని భావిస్తున్నారు. ఇందులో బొమ్మకల్, దుర్శేడ్, గోపాల్‌పూర్, చింతకుంట, లక్ష్మీపూర్, మల్కాపూర్, కొత్తపల్లి పురపాలికను కలుపుతూ ప్రతిపాదనలు పంపించాలని మంత్రి లేఖలో వివరించారు. గతంలోనే బొమ్మకల్, చింతకుంట, మల్కాపూర్ గ్రామాలను విలీనం చేస్తారని భావించినా రాజకీయ ఒత్తిళ్లతో ఆ ప్రతిపాదనలు అటకెక్కించారు. మళ్లీ ఈ ప్రక్రియ తెరపైకి రావడంతో ఆయా గ్రామాల్లో విలీన అంశం చర్చకు దారి తీసినట్లయింది.



## ప్రభుత్వ విద్యాసంస్థలపై నిర్లక్ష్యమేల?

## కమిషనర్లు వస్తున్నారు..

# వెళ్తున్నారు

**గోదావరిఖని –నవభూమి:** రామగుండం నగరపాలక కమిషనర్‌గా పని చేసేందుకు అధికారులు వెనుకంజ వేస్తున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.గత మూడేళ్లలో నలుగురు కమిషనర్‌లు మారడమే దీనికి నిదర్శనం. ఒక్కరిద్దరు మాత్రమే రెండేళ్లకు మించి పని చేయగా.. ఎక్కువగా ఆరేడు నెలల్లోనే బదిలీలు చేయించుకొని ఇతర ప్రాంతాలకు వెళ్లినవారు ఉన్నారు. నగరపాలక కమిషనర్‌గా పనిచేసిన తొలి ఐఏఎస్ అధికారి ఉదయ్‌కుమార్ ఏడాదిన్నర కాలం.. అనంతరం నలుగురు కమిషనర్లు ఆరేడు నెలలు మాత్రమే ఉండటం గమనార్హం. వీరిలో పెద్దపల్లి ఆర్డీవోగా పనిచేసిన శంకర్‌కుమార్ రామగుండం నగరపాలక కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సుమారు మూడు నెలల్లోనే అనిశా అధికారులకు పట్టుబడ్డారు. ఆయన తర్వాత బి.సుమన్‌రావు, సీహెచ్.నాగేశ్వర్, సీహెచ్.శ్రీకాంత్ వరుసగా వచ్చారు. సుమన్‌రావు సుమారు ఏడాదిన్నర పాటు పని చేయగా, నాగేశ్వర్ ఆరు నెలల్లో హైదరాబాద్‌కు బదిలీ అయ్యార%ళి%ు. 2024 ఫిబ్రవరి 16 నుంచి బాధ్యతలు స్వీకరించిన ప్రస్తుత కమిషనర్ శ్రీకాంత్ ఈ నెల 19న సెలవుపై వెళ్లారు. మొదట నగరపాలక ఎస్ఈకి.. అనంతరం ఒక్క రోజు వ్యవధిలోనే జిల్లా అదనపు కలెక్టర్‌కు ఇన్‌ఛార్జి కమిషనర్ బాధ్యతలు అప్పగించడం అనుమానాలకు తావిస్తోంది. ప్రస్తుత కమిషనర్ బదిలీకి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. తన అధికారిక సిమ్‌ను సైతం కార్యాలయంలో అప్పగించి వెళ్లారని సమాచారం.గతంలోనూ అంతే గతంలోనూ ఆరు నెలలకో కమిషనర్ మారిన సంఘటనలున్నాయి. 2010లో డాక్టర్ సత్యనారాయణ అయిదు నెలలు, 2011లో షాహీద్ మసూద్ ఆరు నెలలు మాత్రమే పనిచేశారు. నగరపాలక కమిషనర్‌గా పని చేసేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో 2010 అక్టోబరు నుంచి 2011 జులై వరకు ఇంజినీరింగ్ అధికారులు ఇద్దరు కమిషనర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వర్తించారు. నగరపాలక నిర్వహణలో ఎదురవుతున్న ఇబ్బందులతో పాటు రాజకీయ ఒత్తిళ్ల కారణంగానే ఇక్కడ పని చేసేందుకు అధికారులు ముందుకు రావడం లేదనే విమర్శలున్నాయి. పాలకవర్గం గడువు మరో నాలుగు నెలల్లో ముగియనుండడంతో పాటు వివిధ రకాల నిధులతో రామగుండంలో అభివృద్ధి పనులు మొదలైన నేపథ్యంలో పూర్తి స్థాయి కమిషనర్ ఉండాల్సిన అవసరం ఉంది.ఇన్‌ఛార్జి కమిషనర్‌గా అదనపు కలెక్టర్ గోదావరిఖని పట్టణం, న్యూస్‌టుడే: రామగుండం నగరపాలక ఇన్‌ఛార్జి కమిషనర్‌గా జిల్లా అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీని శనివారం నియమించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ శ్రీహర్ష శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 19 నుంచి 24 వరకు నగరపాలక కమిషనర్ సీహెచ్.శ్రీకాంత్ సెలవులో వెళ్లగా ఇన్‌ఛార్జి కమిషనర్‌గా శుక్రవారం నగరపాలక ఎస్ఈ శివానంద్‌కు బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. అయితే కమిషనర్ బదిలీకి ప్రయత్నిస్తున్నారనే సమాచారంతో రామగుండం నగరపాలక పూర్తి బాధ్యతలను అదనపు పాలనాధికారి అరుణశ్రీకి అప్పగించారు.



## పర్యవేక్షకులపై ఆరోపణలు.. పట్టించుకునేవారేరి?

**గోదావరిఖని –నవభూమి:** గోదావరిఖని ప్రభుత్వ వైద్య కళాశాలలోని ఒప్పంద పర్యవేక్షకుల అసభ్యకర ప్రవర్తన తీరుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వరుసగా వస్తున్న ఆరోపణలు నిర్వహణ నిర్లక్ష్యానికి నిదర్శనమని అంటున్నారు.కళాశాలలో పనిచేస్తున్న ఒప్పంద మహిళా కార్మికులపై పర్యవేక్షకులు లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఇటీవల చర్చనీయాంశం అయ్యాయి. దాదాపు రెండు నెలల క్రితం కళాశాల ఓ ఒప్పంద పర్యవేక్షకుడు పారిశుద్ధ్య కార్మికురాలితో అసభ్యంగా ప్రవర్తిస్తూ పట్టుబడ్డాడు. తాజాగా మరో పర్యవేక్షకుడు లైంగికంగా వేధిస్తున్నాడంటూ ఓ ఒప్పంద కార్మికురాలు షీ–టీమ్‌కు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారు. గతంలో ముగ్గురు ఒప్పంద పారిశుద్ధ్య కార్మికులపై తమకు అనుకూలంగా వ్యవహరించడంలేదనే అక్కసుతో పర్యవేక్షకులు కళాశాల ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో కార్మికులను అధికారులు విధుల్లోంచి తొలగించారు. ఫిర్యాదు చేసిన పర్యవేక్షకుడే ఇటీవల పారిశుద్ధ్య కార్మికురాలితో అసభ్యంగా ప్రవర్తిస్తూ పట్టుబడడం గమనార్హం. ప్రభుత్వ సార్వజనిక ఆసుపత్రిలోని ఓ పర్యవేక్షకుడు సైతం కార్మికులను దుర్భాషలాడుతున్నాడనే ఆరోపణలతో విధుల్లోంచి తొలగించగా.. ఇటీవల మళ్లీ తీసుకున్నారు. గతంలోనూ ఆసుపత్రిలోని పర్యవేక్షకుల గొడవ పోలీసు స్టేషన్ దాకా వెళ్లింది. ప్రభుత్వ వైద్య కళాశాలలోని ఒప్పంద పారిశుద్ధ్య, రక్షణ కార్మికుల సూపర్‌వైజర్లపై పర్యవేక్షణ లేకపోవడంతోనే ఇలా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.నాయకుల అండతోనే..రాజకీయ నాయకుల అండతోనే ఒప్పంద పర్యవేక్షకులు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి. గతంలో వైద్య కళాశాల, సార్వజనిక ఆసుపత్రిల్లోని పర్యవేక్షకులు ఓ రాజకీయ పార్టీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనగా వారిని విధుల్లోంచి తొలగించారు. ప్రస్తుత పర్యవేక్షకులు సైతం నాయకులు, ప్రజాప్రతినిధుల పేరు చెప్పుకొంటూ.. తమకు అనుకూలంగా ఉన్న కార్మికులు విధుల్లోకి రాకపోయినా, ఆలస్యంగా వచ్చినా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. అనుకూలంగా లేని వారిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని సమాచారం. వారి పనితీరుపై ఉన్నతాధికారులు మందలిస్తే ఆసుపత్రి, కళాశాల వర్గాలు తమను వేధిస్తున్నాయని ప్రజాప్రతినిధుల వద్ద తప్పుడు ప్రచారం చేస్తున్నారు. దీంతో వారిపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ సైతం నామమాత్రంగానే ఉంటుంది. ఆసుపత్రి, కళాశాల వర్గాలతో ప్రజాప్రతినిధులు చర్చలు జరిపి ఒప్పంద పారిశుద్ధ్య కార్మికుల రక్షణకు చర్యలు తీసుకోవాలి.క్షేత్ర స్థాయిలో పరిశీలించి చర్యలు వైద్య కళాశాలలో ఒప్పంద పర్యవేక్షకులు, కార్మికుల పనితీరును హైదరాబాదులోని తమ కార్యాలయం నుంచి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంటాం. ఇటీవల జరుగుతున్న వరుస సంఘటనలపై క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటాం.

## లాభాల వాటా 16శాతమే ఇచ్చారు

**గోదావరిఖని, –నవభూమి:** రెండున్నర దశాబ్దాలుగా సింగరేణి సంస్థను వరుసగా లాభాల బాటలో నడిపిస్తున్న కార్మికులను యాజ మాన్యం, రాష్ట్రప్రభుత్వం మోసంచేసిందని టీబీజీకేఎస్ అధ్యక్షులు మిర్యా ల రాజిరెడ్డి ఆరోపించారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2023–24 ఆర్థిక సంవత్సరంలో కార్మికులు 70మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించి రూ.4,071కోట్ల నికర లాభం ఆర్జిస్తే అందులో 33శాతం కార్మికులకు రూ.1550కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. కానీ రూ.2,412కోట్లలో 33శాతం లాభాల వాటా రూ.796కోట్లు ఇస్తున్నామని చెప్పడం ఒక వంచన అని అన్నారు. ఇది 16శాతం మాత్రమే లాభాలవాటా చెల్లింపు అవుతుందని, వచ్చిన లాభా ల్లో రూ.2,289కోట్లు సింగరేణి భవిష్యత్ అవసరాల కోసం పక్కనపెట్టడం వెనుక ఏం మతలబు ఉందని ప్రశ్నించారు. ప్రతి కార్మికుడికి రూ.4లక్షల లాభాల వాటా రావాల్సి ఉండగా రూ.2లక్షలు ఇప్పించి గొప్పలు చెప్పు కుంటున్న గుర్తింపు సంఘం, ప్రాతినిధ్య సంఘం కార్మికులకు జవాబు చెప్పాలన్నారు. కార్మికులకు జరిగిన ఈ ఆర్థిక నష్టంపై కలిసి వచ్చే సం ఘాలతో పోరాటాలు చేస్తామని చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో టీబీజీకేఎస్ నాయకులు మాదాసు రామమూర్తి, నూనె కొమురయ్య, పర్ల పల్లి రవి, పొలాడి శ్రీనివాస్, వాసర్ల జోసఫ్, చల్లా రవీందర్‌రెడ్డి, బొగ్గు సాయి, రాజ్‌కుమార్, పల్లె సురేందర్, జనగామ మల్లేష్, పులిపాక శంక ర్, రొడ్డ సంపత్, సందీప్ పాల్గొన్నారు.



# మరమగ్గాలెన్ని? ఉత్పత్తి సామర్థ్యమెంత?

**సిరిసిల్ల –నవభూమి:** కార్మికుడి నుంచి వివరాలు సేకరిస్తున్న అధికారి బతుకమ్మ చీరల స్థానంలో స్వయం సహాయక సంఘాలకు ఏటా రెండు చీరల పంపిణీకి ప్రభుత్వం ప్రణాళిక చేసింది.వీటి ఉత్పత్తులు రాష్ట్రంలో అత్యధికంగా మరమగ్గాలు ఉన్న సిరిసిల్లలోనే జరగనున్నాయి. దీనికోసం మూడు రోజులుగా చేనేత, జౌళి శాఖ లోని సీఎఫ్ (సామాజిక కార్యకర్త)లు జిల్లా వ్యాప్తంగా ఉన్న మరమగ్గాలపై ప్రస్తుతం ఎలాంటి ఉత్పత్తులు జరుగుతున్నాయి. వాటి సాంకేతిక పరిజ్ఞానం, కార్మికుల నైపుణ్యాలతోపాటు పనుల్లేక మూసి ఉన్న కారా?నాలు, వాటిలోని మరమగ్గాలు అందులో పనిచేసే ఆసామి, కార్మికుల వివరాలను సేకరిస్తున్నారు. వీరు సేకరించే వివరాలతోపాటు మ్యాక్స్ సంఘాలు, ఎస్ఎస్ఐ యూనిట్ల వారీగా ఎవరికి ఎంతమేరకు వస్త్రోత్పత్తుల ఆర్డర్లు ఇవ్వచ్చునేది తేలుతుంది. అప్పటికీ చీరల ఉత్పత్తులకు బడ్జెట్, నాణ్యత, రంగులు డిజైన్లపై స్పష్టత వచ్చాకే ఆర్డర్లు కేటాయింపు జరుగుతుంది.మరమగ్గాలపైనే తయారీ బతుకమ్మ చీరలకు గత ప్రభుత్వం ఏడేళ్లలో రూ.2 వేల కోట్లకుపైగా నిధులు కేటాయించింది. ఉత్పత్తి, సేకరణ పూర్తిగా టెస్కో ఆధ్వర్యంలో జరిగింది. మహిళా సంఘాలకు ఇచ్చే చీరలను తొలుత చేనేత మగ్గాలపై నేసి ఇవ్వాలనుకున్నారు. దీనిపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చేనేత మగ్గాల సామర్థ్యం సరిపోదనే నిర్ణయానికొచ్చారు. రాష్ట్రంలో 63.86 లక్షల మంది మహిళా సంఘాల సభ్యులున్నారు. వీరికి ఏటా రెండేసి చీరలంటే 1,27,72,000 కోట్ల చీరలు కావాలి. ఒక్కో చీర సగటున ఆరు మీటర్ల చొప్పున 7.66 కోట్ల మీటర్లు ఉత్పత్తి చేయాలి. ఇంత పెద్దమొత్తంలో వస్త్రం ఉత్పత్తి చేయాలంటే మరమగ్గాలపైనే సాధ్యమవుతుంది. అయితే చేనేతలకూ కొంతమేరకు ఆర్డర్లు ఇచ్చేలా ప్రణాళికలు చేస్తున్నారు.నాణ్యతపై దృష్టి బతుకమ్మ చీరలకు వాడిన నూలు, నాణ్యతపై విమర్శలు వెల్లువెత్తాయి. ప్రస్తుతం మహిళా సభ్యులకిచ్చే చీరల్లో నాణ్యమైన నూలు, రంగులు, డిజైన్లపై దృష్టి సారించారు. దీనికి సిరిసిల్లలోని మరమగ్గాల యజమానులు, ఆసాముల



నుంచి పలు రకాల డిజైన్లతో చీరలను ఉత్పత్తిచేసి తీసుకురావాలని రాష్ట్ర చేనేత, జౌళీశాఖ సూచించింది. పరిశ్రమ వర్గాలు వాటి ఉత్పత్తులపై దృష్టి సారించాయి. మహిళా సంఘాలు ఆ నమూనాలను పరిశీలించి, అవసరమైన సూచనలు కూడా చేస్తారు. అప్పుడే ఆర్డర్లు కేటాయింపులు.. ఆసాములు, కార్మికుల కూలీ తదితరాలపై స్పష్టత వస్తుంది. వీటన్నింటి తర్వాతే పథకం విధివిధానాలు ప్రకటిస్తారు. బతుకమ్మ చీరల ఆర్డర్లకు సగటున ఎనిమిది నెలల సమయం పట్టింది. ఈ సారి మహిళా సంఘం సభ్యులకు చీరలను పంపిణీ చేయాలని నిర్ణయించడంతో గ్రామీణాభివృద్ధి శాఖ వివరాలు సేకరించే పనిలో పడింది. జిల్లాల వారీగా ఉన్న మహిళా సంఘాలు ఎన్ని? అందులోని సభ్యులు ఎంత మంది? అని వివరాలు సేకరిస్తున్నారు.

# ప్రభుత్వ విద్యాసంస్థలపై నిర్లక్ష్యమేల?

**ఎల్లారెడ్డిపేట –నవభూమి:** ప్రస్తుత వర్షాకాలంలో ప్రభుత్వ విద్యాసంస్థల ఆవరణల్లో పిచ్చిమొక్కలు, పనికిరాని గడ్డి పెరిగింది. వసతుల లేమి, ఇతర సమస్యలతో విద్యార్థులు భయం నీడన చదువులను నెట్టుకొస్తున్నారు.చెత్తాచెదారంతో విష పురుగులు సంచరించి విద్యార్థులకు హాని తలపెట్టే ప్రమాదం పొంచి ఉంది. ఇల్లంతకుంట మండలం గాలిపల్లి బీసీ సంక్షేమ వసతిగృహంలో రమావత్ రోహిత్ అనే విద్యార్థి పాముకాటుకు గురై ఎల్లారెడ్డిపేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో ఇప్పటికైనా విద్యాసంస్థల్లోని సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.సమస్యల సుడిలో వసతిగృహం రాచర్ల గొల్లపల్లిలోని బీసీ బాలుర వసతిగృహం ఇది. ప్రస్తుతం 55 మంది విద్యార్థులున్నారు. గదుల కిటికీలకు అమర్చిన దోమతెరలు చిరిగిపోయాయి. కొన్ని చోట్ల తలుపులు ఊడిపోయాయి. శుద్ధజల పరికరం పని చేయడం లేదు. ప్రహరీ వెలుపుల పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగాయి. వసతిగృహం చుట్టూ గడ్డి నివారణ మందును పిచికారీ చేసేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది. మరోవైపు అల్మాస్‌పూర్‌లోని కేజీబీవీలో 223 మంది విద్యార్థినులు విద్యనభ్యసిస్తున్నారు. భవన సముదాయంలోనూ గడ్డి, పిచ్చిమొక్కలను పూర్తిగా తొలగించాల్సి ఉంది.గదుల్లోకి కోతులు వీర్నపల్లిలోని కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహంలో 315 మంది విద్యార్థినులున్నారు. ఆదర్శ పాఠశాల వసతి గృహంలో వంద మందికి అనుకూలంగా ఉన్నప్పటికీ 47 మంది మాత్రమే చేరారు. కోతులు గదుల్లోకి వస్తూ బాలికలను భయపెడుతున్నాయి. సీసీ కెమెరాలను ధ్వంసం చేయడంతోపాటు, తినుబండారాలను ఎత్తుకుపోతున్నాయి. ఆయా వసతిగృహాల ఆవరణల్లో పిచ్చిమొక్కలు దర్శనమిస్తున్నాయి.పేరుకుపోయిన చెత్తాచెదారం కోనరావుపేటలో గిరిజన ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణ పరిస్థితి ఇది. ఇక్కడ 3 నుంచి 9వ తరగతి వరకు 88 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. వంట గది, భోజనశాల పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి. మురుగుదొడ్ల తలుపులు మరమ్మతుకు గురికావడంతోపాటు ఇక్కడి పరిసరాల్లో పిచ్చిమొక్కలు పెరిగిపోవడం ఆందోళన కలిగించే సమస్య అని విద్యార్థులు వాపోతున్నారు.







## సన్నాలపై మక్కువ..



**పెద్దపల్లి –నవభూమి:** జిల్లాలో ఈ వానాకాలం సీజన్‌లో రైతులు ఎక్కువగా సన్న రకం వరి పంటనే సాగుచేశారు. ఈ సీజన్ నుంచి 32 సన్న రకాల వరిసాగు చేసే రైతులకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో జిల్లాలో మున్నెన్నడూ లేని వి?ధంగా ఈ సీజన్‌లో సన్నాలను సాగు చేశారు. సన్నాలను కొనుగోలు చేయడం వల్ల ప్రభుత్వంపై అదనంగా 178 కోట్ల 92 లక్షల రూపాయల భారం పడనున్నది. ఈ సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా 2,09,562 ఎకరాల్లో రైతులు వరి సాగు చేయగా, ఇందులో దొడ్డు రకం వరి 36,676 ఎకరాల్లో సాగు చేయగా, సన్న రకం 1,72,879 ఎకరాల్లో సాగు చేశారు. అంటే 78.79 శాతం సన్న రకం పంటను సాగు చేశారు. గతంలో సన్న రకం వరి ధాన్యం సాగు 35 శాతానికి మించలేదు. ఈసారి రికార్డు స్థాయిలో సన్నాలను రైతులు పండిస్తున్నారు. ఎక్కువగా బీపీటీ, సాంబమశూరి, జైశ్రీరాం, చిట్టి ముత్యాలు తదితర రకాల వరి ధాన్యాన్ని సాగు చేశారు. జిల్లా వ్యాప్తంగా సాగు చేసిన వరి సాగు వల్ల 4 లక్షల 49 వేల 554 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం వస్తుందని, ఇందులో దొడ్డు రకం 91 వేల 700 టన్నులు, సన్న రకం 3 లక్షల 97 వేల 615 మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖాధికారులు అంచనా వేశారు. సన్న రకం ధాన్యం దిగుబడిలో 10 శాతం తిండి అవసరాలకు పోనూ 3 లక్షల 57 వేల 853 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ మొత్తం కేంద్రాలకు వస్తే మాత్రం క్వింటాలుకు 500 రూపాయల చొప్పున 178 కోట్ల 92 లక్షల రూపాయల బోనస్ భారం ప్రభుత్వంపై పడనున్నది. ఈ ఏడాదికి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరల ప్రకారం కామన్ రకం వరి ధాన్యం క్వింటాలుకు 2300 రూపాయలు కాగా, గ్రేడ్ ఏ రకం 2,320 రూపాయలు. అయితే సన్న రకం ధాన్యాన్ని కామన్ గ్రేడ్ కిందనే తీసుకుంటున్నారు. దీంతో చాలా మంది రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకంటే ఎక్కువగా బహిరంగ మార్కెట్‌లోనే విక్రయించుకుంటున్నారు. ఈసారి సన్న రకం సాగు పెరగడంతో బహిరంగ మార్కెట్‌లో డిమాండ్ అంతంత మాత్రంగానే ఉండనున్నది. ప్రభుత్వమే క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇవ్వనుండడంతో 2,800 రూపాయలు రానున్నాయి. ఎకరానికి 20 క్వింటాళ్ల ధాన్యాన్ని ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తే 10 వేల రూపాయలు రానున్నాయి. ఈ లెక్కలను అంచనా వేసే రైతులు జిల్లాలో అధికంగా సన్నరకం ధాన్యాన్ని పండిస్తున్నారు. బహిరంగ మార్కెట్‌లో సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు 2800 రూపాయలకు పైగా ధర పలికితినే వారికి విక్రయించేందుకు మొగ్గు చూపుతారు. లేదంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.47 కోట్ల టన్నుల ధాన్యం దిగుబడులు రానున్నాయని, ఇందులో 80లక్షల టన్నుల ధాన్యం కేంద్రాలకు రానున్నదని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసింది. రైతులకు బోనస్ ఇచ్చేందుకు 2,500 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయిస్తూ శుక్రవారం జరిగిన రాష్ట్ర కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

## చేప పిల్లల పంపిణీ

# ఎప్పుడో..?

**జగిత్యాల, –నవభూమి:** ప్రభుత్వం మత్స్యకారుల సం క్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వందశాతం రాయితీతో ఇచ్చే చేప పిల్లలకు జిల్లాలో అడ్డంకులు తొలగడం లేదు. సగం వర్షాకాలం గడిచినా చేప పిల్ల లు ఎప్పుడు ఇస్తారో తెలియడం లేదు. రెండు నెలలుగా కసరత్తు చేస్తు న్నామని చెబుతున్న మత్స్య శాఖ పంపిణీ ప్రక్రియను మాత్రం ప్రారం భించడం లేదు. ఎంపిక చేసిన చెరువుల్లో చేప పిల్లలు వదిలేందుకు జూ లై నుంచి ఇప్పటి వరకు రెండు పర్యాయాలు టెండర్లను ఆహ్వానించి నప్ప టికీ కనీసం టెండర్ల ప్రక్రియ పూర్తి చేయలేదు. టెండర్లలో పాల్గొనడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. గత యేడాది టెండర్లు దక్కించుకున్న వారికి ప్రభుత్వం ఇప్పటి వరకు బిల్లులు చెల్లించకపోవడంతో ఎవరూ ఆసక్తి చూపడం లేదని తెలుస్తోంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జి ల్లాలోని చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు నిండుకుండల్లా మారాయి. సీ జన్ ప్రారంభంలో వర్షాలు పడ్డా చెరువుల్లోకి నీరు చేరలేదు. ప్రస్తుతం చె రువులు నీటితో కళకళలాడుతున్నాయి. చేప పిల్లలను ఆలస్యంగా వది లితే వాటి పెరుగుదల నామమాత్రంగా ఉంటుందని మత్స్యకారులు అం టున్నారు. కొందరు ఇతర ప్రాంతాల నుంచి చేపపిల్లలు కొనుగోలు చేసి చెరువుల్లో వదలుకుంటున్నారు.జిల్లాలో చేప పిల్లల పంపిణీ లక్ష్యం...ప్రభుత్వం 2024-25 సంవత్సరానికి గానూ జగిత్యాల జిల్లాలో ఉచిత చేప పిల్లల లక్ష్యాన్ని ఖరారు చేసింది. జిల్లా మత్స్య శాఖ అధికారులు రూ. 2.23 కోట్ల విలువ గల చేప పిల్లలను చెరువులు, కుంటలు, రిజర్వాయా ర్లలో వదిలేందుకు లక్ష్యం నిర్ధేశిస్తూ ప్రభుత్వానికి పంపిన నివేధిక ఆధా రంగా నిర్ణయం తీసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా 2024-25 సంవత్సరానికి గాను 737 చెరువులలో 18,500



మంది లబ్ధి చేకూరే విధంగా అధికారులు నిర్ణయించారు. జిల్లా వ్యాప్తంగా 254 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలలో 18,500 మంది సభ్యులున్నారు.పూర్తి కానీ టెండర్ల ప్రక్రియ...జిల్లాలోని జల వనరుల్లో ప్రస్తుత యేడాది చేప పిల్లలను వదలడానికి లక్ష్యం ఖరారు అయినప్పటికీ టెండర్ల ప్రక్రియను పూర్తి చేయడం లేదు. ఈ యేడాది జూలై 8వ తేదీన టెండర్లను ఆహ్వానించారు. జూలై 23వ తేదీ సాయంత్రం 3 గంటల వరకు టెండర్ల స్వీకరణ పూర్తయినప్పటికీ టెండర్ల దాఖలు చేయడానికి కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు. దీంతో మ రోమారు అధికారులు టెండర్లను ఆహ్వానించారు. రెండు పర్యాయం టెం డర్ల స్వీకరణ గడువు ఆగస్టు 2వ తేదీతో పూర్తయింది. ఇప్పటివరకు సద రు టెండర్లను అధికారులు ఖరారు చేయలేదు. దీంతో చేప పిల్లల పంపిణీ ప్రక్రియపై నీలినీడలు కమ్ముకున్నాయి.లక్ష్యానికి దూరంగా...చెరువుల్లో చేపపిల్లలు వదిలే విషయంలో అధికారులు ఎంచుకున్న లక్ష్యానికి వదులుతున్న వాటికి ఏ మాత్రం లెక్క సరిపోవడం లేదు. ఏటా ఇదే తంతు సాగుతుంది. ఎంచుకున్న లక్ష్యంలో 60 నుంచి 70 శాతం మా త్రమే చేపపిల్లలను వదులుతున్నారు. గతేడాది కూడా ఇలాగే జరిగింది. ఈ సారి మాత్రం చెరువులకు సరిపడా చేపపిల్లలు వదలాలని మత్స్య స హకార సంఘాలు కోరుతున్నాయి. గతంలో మాదిరి కాకుండా నాణ్యమైన చేప విత్తనం పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. సాధారణంగా మూడు నుంచి నాలుగు ఇంచులు ఉన్న వాటినే చెరువుల్లో వదలాలి. కానీ ఒక ఇంచుకు మించి ఉండటం లేదు. దీంతో అనుకున్న స్థాయిలో ఎదుగుదలరావడం లేదని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి కైనా వేగవంతంగా టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి ఉచిత చేప పిల్లల పం పిణీ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని మత్స్య కార్మికులు కోరుతున్నారు.

# ధాన్యం కొనుగోళ్లకు ప్రణాళిక

**సిరిసిల్ల –నవభూమి:** వానాకాలం ధాన్యం కొనుగోళ్లకు పౌర సరఫరాల కార్పొరేషన్ ద్వారా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశారు. ఈ సారి ప్రభుత్వం సన్నరకం వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇవ్వనుంది. వానాకాలం సీజన్ ప్రారంభంలో వర్షాభావ పరిస్థితులతో రైతులు ఇబ్బందులు పడ్డారు. వరి నాట్లు ఆలస్యమయ్యాయి. జూలైలో వర్షాలు కురవడంతో వరినాట్లు జోరందుకున్నాయి. ఆగస్టు, సెప్టెంబరులో కుండపోతతో రైతులు ఇబ్బందులు పడ్డారు. వర్షాలతో దిగుబడిపై ప్రభావం పడింది. జిల్లాలో పౌరసరఫరాల కార్పొరేషన్ అక్టోబరు రెండో వారం నుంచి ధాన్యం మార్కెట్‌లోకి వస్తుందని అంచనా వేసింది. అందుకు అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రస్తుత వానాకాలం సీజన్‌లో 2.32 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేయగా వరి 1.80 లక్షల ఎకరాల్లో వేశారు. 4.37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా. ఇందులో 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పౌరసరఫరాల ద్వారా కొనుగోలుకు ప్రణాళికలు రూపొందించారు.జిల్లాలో వానాకాలం దిగుబడి అంచనా....జిల్లాలో వానాకాలానికి సంబంధించి పౌరసరఫరాల శాఖ 1.80 లక్షల ఎకరాల్లో సాగు చేస్తుండగా 4.37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనాలు వేశారు. ఇందులో స్థానికంగా 60 వేల మెట్రిక్ టన్నులు వినియోగించుకోగా, మిగతా 3.77 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం మార్కెట్‌లోకి రానుంది. ఇందులో మిల్లర్లు 77,885 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయనున్నారు. మిగతా 3 లక్షలమెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పౌరసరఫరాల శాఖ ద్వారా కొనుగోలు చేయనున్నారు. ధాన్యం దిగుబడి కొనుగోలు కేంద్రాలకు అక్టోబరు రెండో వారంలో కొనుగోళ్లు ప్రారంభం కానున్నట్లు అంచనావేశారు. అక్టోబరులో పౌరసరఫరాల శాఖ ద్వారా 25వేల మెట్రిక్ టన్నుల కొనుగోలు జరుగుతుందని అంచనా వేశారు. నవంబరులో 75 వేలు, డిసెంబరులో 1.50లక్షల మెట్రిక్ టన్నులు, 2025 జనవరిలో 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని దీని ప్రకారం కొనుగోలు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకున్నారు.

